COMMUNIST PARTY OF INDIA (MARXIST)

ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం :

విజయవాడ,
తేది : 03 నవంబరు, 2022.

# టిడిపి సీనియర్ నేత అయ్యన్న అరెస్టు అప్రజాస్వామికం

**– సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు**

మాజీ మంత్రి, టీడీపీ సీనియర్ నేత చింతకాయల అయ్యన్నపాత్రుడుని ఆయన కుమారున్ని సిఐడి పోలీసులు తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో గోడ దూకి అరెస్ట్ చేయడాన్ని సిపిఎం తీవ్రంగా ఖండిస్తోంది. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీలకు చెందిన వారిపై ఈడీ, ఐటి, సిబిఐ సంస్థలను ఉపయోగించి కక్షసాధింపులకు పాల్పడుతుంటే రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం సిఐడిని ఉపయోగించి ప్రతిపక్షాలపై దాడి చేయడం అప్రజాస్వామికం.

ప్రతిపక్ష పార్టీలను, నాయకులను అప్రజాస్వామికంగా అరెస్టు చేయడం నిత్యకృత్యంగా మారింది. వేధించే సాధనంగా సిఐడి మారింది. నిజంగా అయ్యన్నపాత్రుడు పోర్జరీ కేసుల్లో వుంటే ప్రజాస్వామ్యయుతంగా, చట్టబద్దంగా చర్యలు తీసుకోవచ్చు. కానీ అమరావతి నుండి సిఐడి పోలీసులు వెళ్ళి అర్ధరాత్రి తలుపులు బద్దలుకొట్టి అరెస్టు చేయడమంటే ఇది పూర్తిగా రాజకీయ కక్షతో జరిగిన చర్యగా సిపిఎం భావిస్తోంది.

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి